సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 21 మార్చి 2024 : పేజీలు 9


## మార్షబాయి కుంట

# రక్షణకు చర్యలు

### అధికారులను ఆదేశించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):కబ్జాకు గురికాకుండా మార్షబాయి కుంట రక్షణకు చర్యలు చేపట్టామని జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.రాజేంద్రనగర్ మండలం , కాటేధాన్ గ్రామ పరిధిలోని మార్షబాయి కుంటలో ఎఫ్టిఎల్ మరియు బఫర్ జోన్ ప్రాంతంలో కబ్జాదారులు నిర్మాణ శిథిలాలు, వ్యర్థ పదార్థాలను డంప్ చేసినట్లు దృష్టికి రావడంతో రాజేంద్రనగర్ గౌరవ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సంబంధిత స్థలాన్ని సందర్శించి శిథిలాలు తొలగించాలని స్థానిక ప్రజలకు సూచించారని, ట్యాంక్ పరిధిలోని ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ లో డంప్ చేసిన నిర్మాణ శిథిలాలు, వ్యర్థ పదార్థాలను తొలగించి ట్యాంక్ను ఆక్రమణదారుల నుండి రక్షించడం జరిగిందన్నారు.ట్యాంక్ ఎఫ్టిఎల్, బఫర్లో తదుపరి ఆక్రమణలు జరగకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించినట్లు తెలిపారు.నిందితులపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడానికి మైలార్దేవ్పల్లి పిఎస్ ఎస్హెచ్ఓకు సూచించినట్లు పేర్కొన్నారు.

## క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

### బాలాజీ నగర్ డివిజన్ పలు కాలనీలో పాదయాత్ర చేసిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నియోజకవర్గ ప్రతి డివిజన్లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ కైతలపూర్, కాముని చెరువు, సేవాలాల్ నగర్, రాఘవేంద్ర సొసైటీ బస్తీలో సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి పాదయాత్ర బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బస్తీలో ఉన్న అనేక సమస్యలు బస్తీ అధ్యక్షులు తమకు తెలియచేశారని తెలిపారు. అదేవిధంగా స్కూల్, అంగన్వాడీ కేంద్రం సమస్యలు, నీటి సమస్యల అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. భవిష్యత్ మీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాముని చెరువుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేశామని, ఇప్పుడు కూడా ఆ ఎమ్మెల్యే మీద చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్యే ఈ కాముని చెరువు మొత్తం కబ్జా చేసి కోట్ల రూపాయలు సంపాదించాడని అరపించారు. అన్యాయాలను అక్రమాలను సహించదు కాంగ్రెస్ పార్టీ అని తెలియచేసారు. నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బస్తీలో ఉన్నటు వంటి సమస్యలపై నిరంతర కృషి చేస్తూ అభివృద్ధికి పాటు పడుతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిగతా 2లో

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్‌కు

# శుభాకాంక్షలు

### తెలిపిన జిలా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా సి.పి. రాధాకృష్ణన్ బుధవారం ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా రాజ్ భవన్కువెళ్ళి నూతన రాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు.

# బీజేపీ 370 సీట్ల గెలుపును నిజం చేయాలి

### మోడీ గ్యారంటీ, ఈటల ష్యురిటీ పేరుతో బిజెపి మేనిఫెస్టో విడుదల చేసిన ఈటల రాజేందర్

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజేపి మేనిఫెస్టోను మోదీ గ్యారంటీ, ఈటల ష్యురిటీ పేరుతో ఈటల రాజేందర్ విడుదల చేసారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచార వివరాలు, భారతీయ జనతా పార్టీ పథకాలతో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ను ఈటల రాజేందర్ విడుదల చేసారు. ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా శామీర్ పేట నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనిఫెస్టో, క్యూ ఆర్ కోడ్ విడుదల చేసారు. ఈకార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్ తో పాటు పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. మిగతా 2లో



# బీజేపీ 370 సీట్ల గెలుపును నిజం చేయాలి

**ఏడు అంశాలతో మేనిఫెస్టో విడుదల ..** మోదీ గ్యారంటీ ఈటెల షూరిటీ పేరుతో పాంప్లెట్ విడుదల వికసిత మల్కాజ్గిరి, స్వచ్ఛ మల్కాజ్గిరి, స్కిల్డ్ మల్కాజ్గిరి, ఆరోగ్య- ఆయుష్మాన్ మల్కాజ్గిరి, ఆత్మ నిర్భర నారీశక్తి మల్కాజ్గిరి, డిజిటల్ మల్కాజ్గిరి, మేక్ ఇన్ మల్కాజిగిరి పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వేలాదిగా తరలివచ్చి నాకు పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపిన నాయకులకు, అభిమానులం దరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మే 13 వ తారీకు నాడు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో భాగంగా ఎన్నికల శంఖారావంను మల్కాజిగిరిలో స్వయంగా భారత ప్రధానమంత్రి మోడీ ప్రారంభించడం జరిగిందన్నారు. యావత్ తెలంగాణ మోదీ ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదన్ని నిజం చేయాలని.. దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పురించండం జరిగింది. ఆంక్షలు ఉన్నప్పటికీ, ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా చిన్నపిల్లల నుంచి మొదలుపెట్టి పెద్దవాళ్ల వరకు లక్షలాదిగా పాల్గొన్న తీరును చూపించిన ప్రేమకు తెలంగాణ ప్రజలకి కృతజ్ఞుడిగా ఉంటా అని నాగర్ కర్నూల్ సభలో జగిత్యాల సభలో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుంది. ఏ అకుంఠిత దీక్ష కోసమైతే పోరాడేమో అదంతా మీ కళ్ళ ముందు ఉంది.తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయం చూశారు. మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చానని, ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగమని, భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా నినాదంతో ఈ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇస్తున్నానన్నారు. హైదరాబాదులో పేదవారికి స్థలం కొనే భాగ్యం కూడా లేకుండా పోయిందన్నారు. సొంత ఇంటి కల కలగానే మిగిలిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల 37 వేల ఇల్లు మంజూరు చేసిన వాటిని నిర్మించి పేదలకు పంచడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం హైదరాబాదుకు వచ్చిన పేదలతో సహా ఇక్కడ ఉండేవారికి సొంత ఇంటి కల నెరవేర్చడంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా కృషి చేస్తాను అని హామీ ఇస్తున్నానన్నారు. వైద్యం మీద పెట్టే ఖర్చు అనుకోకుండా వచ్చి పడే పిడుగులాంటిది. పేదవారికి వైద్య అవసరాల కోసం డబ్బులు లేక అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం మనుషులను పోగొట్టుకోవడం జరుగుతుంది. ఆయుష్మాన్ భారత్, ఎయిమ్స్ తో పాటువైద్య సౌకర్యాల కల్పనలో మరింత చేరువ చేసే ఏర్పాటు చేస్తానని ప్రజానీకానికి హామీ ఇస్తున్నానన్నారు. స్థానికంగా డ్రైనేజ్ , రోడ్లు, ట్రాన్స్పోర్ట్ అస్తవ్యస్తంగా ఉన్నాయి. కేంద్రంలో మోడీ సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తాను హామీ ఇస్తున్నానన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు కలిసి శంభిపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో స్థానిక నియోజికవర్గం బిఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని, అందుకు తగిన విధి విధానాలను పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నియోజికవర్గం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర ఎన్నికల కమీషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేసిన నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల కమీషన్ నిబంధనలను పూర్తిగా కచ్చితంగా పాటించి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా సహకరించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏ.ఆర్.ఓ.లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 16వ తేదిన ఎన్నికల కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేసిందని, ఏప్రిల్,18న నోటిఫికేషన్ ,25వ తేదిన నామినేషన్స్ స్వీకరణకు చివరి తేదిఅని, 26వ తేదిన నామినేషన్ల స్క్రూటీని,29వ తేదిన నామినేషన్ల ఉప సంహరణ,మే,13న పోలింగ్, జూన్,4వ తేదిన కౌంటింగ్ జరుగుతుందన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో 3ఫ్లైయింగ్ స్క్వాడ్స్,24గంటలపాటు మూడు షిఫ్ట్‌లలో ఎస్.ఎస్.టి.వి.ఎస్.టి. ,ఎక్స్‌పెండిచర్ టీమ్స్ పనిచేస్తాయన్నారు. నగదు రవాణా,అక్రమ మద్యంను అరికట్టేందుకు ఆర్టీ,ఇన్‌కం టాక్స్,ఎక్సైజ్,ఈ.డి. జి.ఎస్.టి.,కస్టమ్స్,నార్కోటిక్స్,పోలీసు అధికారులను ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లవద్ద నియమించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలకు,నాయకులకు సమావేశాలకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్‌ద్వారా అనుమతులు అందిస్తామని,ఎన్నికల ప్రవర్తన నియామావళి అమలులోకి వచ్చినందున మతం,కులం,ప్రాంతంపై విద్వేషాలు పెంచేవిధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం,తప్పుడు ప్రచారం చేయడంపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అడ్వర్టయిజ్‌మెంట్‌ల ప్రకటనలకోసం 48 గంటలముందు ఎం.సి.ఎం.సి. దరఖాస్తు చేసుకుని,అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల్లో అక్రమాలు జరిగితే 1950 నెంబర్‌ద్వారా సి. విజిల్ యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్,ఫోటోలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంటే 24 గంటల వ్యవధిలో, బస్టాండ్, రైల్వే స్టేషన్,పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో ఉంటే 48గంటల్లో అనుమతిలేని ప్రైవేట్ స్థలాల్లో 72 గంటల వ్యవధిలో తొలగిస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఉల్లంఘిస్తే ప్రజాప్రతినిధ్యం చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టరు కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏమ్మెల్యేలు,కార్పొరేటర్లు,పార్టీ నేతలు, ఏ.ఆర్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

**మొదటి పేజి తరువాయి :**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, దినేష్, గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, సత్యనారాయణ గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మారుతి, కృష్ణవేణి, భారతమ్మ, రజిత, జోజోమ్మ, జ్యోతి, స్వరూప, తూము సంతోష్ పటేల్, ప్రకాష్ ముదిరాజ్, పులి శివ గౌడ్, ఐఎన్టీయూసీ నర్సింహా యాదవ్, శివ చౌదరి, మహేందర్, జల్లా శివ, మట్టే ప్రసన్న కుమార్, మణి, పవన్ గాండ్ల, కరికే పెంటయ్య, అరుణ్ గౌడ్, నాగి రెడ్డి, చున్ను పాషా, నయీమ్, నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 60వ పుట్టినరోజు వేడుకలు బుధవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంజమ్మ నిలయం గాయత్రీ నగర్లోని మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో వేకనంద నగర్ సేవాసమితి అధ్యక్షులు గంగుమల్ల వరప్రసాద్, డివిజన్ సెక్రెటరీ బొంత హరికృష్ణ, అంకిత్ సింగ్, కమ్మరి రామకృష్ణ, భానుప్రసాద్, రాజకుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## చుడిబజార్‌వద్ద శ్యామ్‌బాబా నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికిన డా. ప్రేమ్ ప్రకాష్ బృందం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః అమలా ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం కిషన్‌బాగ్‌నుంచి బయలుదేరిన శ్రీశ్యామ్ బాబా నిషాన్ యాత్ర పురవీధులగుండా కాచిగూడలోని శ్రీ శ్యామ్‌బాబా దేవాలయానికి భారీ ఊరేగింపుతో బయలుదేరిన యాత్రకు జుమ్మెరాత్‌బజార్ చుడిబజార్‌లోగల శ్రీవేంకటేశ్వర క్లీనిక్‌వద్ద డా. ప్రేమ్ ప్రకాష్ ఆధ్వర్యంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం డా. ప్రేమ్ ప్రకాష్ భక్తులకు చల్లని మజ్జీగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంజు శర్మ,విజయలక్ష్మి జోషి, సంతోష్ జోపట్,ప్రియ శర్మ, ధీరజ్ శర్మ,,హరి వల్లభ్ వ్యాస్, పండిత్ శంకర్, శ్రీకాంత్, దేవేందర్ తదితరులు పాల్గొని యాత్రకు ఘన స్వాగతం పలికారు.

## ఈనెల 24న శ్రీకచ్చి మిత్ర మండల్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాంకోఠిలోని శ్రీ కచ్చి మిత్ర మండల్ భవనంలో ఈనెల 24వ తేదిన హెల్త్ కేర్ సమితి తరపున అడ్వాన్స్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో పాల్గొనాలంటూ హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రమణ్ గౌడ్‌ను శ్రీకచ్చి మిత్ర మండల్ ప్రతినిధులు దినేష్ గోసర్,రిథేష్ జాగిర్దార్‌లు మర్యాద పూర్వకంగాకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

# అన్ని అనుమతులున్నా అధికారులతో ఇబ్బందులు

## వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ సొసైటీ అధ్యక్షులు వేమి రెడ్డి నరసింహారెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :చట్ట ప్రకారం అన్ని అనుమతులు ఉన్నా జిహెచ్ఎంసి అధికారులు తమ కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లోని వేమిరెడ్డి ఎన్ క్లేవ్ సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం ఎల్ అగర్వాల్ ఆరోపించారు. బంజారా రోడ్ నెంబర్ 12 వేమిరెడ్డి ఎన్క్లేవ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా జిహెచ్ఎంసి అనుమతులతోనే తాము కాలనీలో నిర్మాణాలు చేపడుతున్నామని, అయితే గత మూడు రోజులుగా తెలియని వ్యక్తుల ప్రమేయంతో నిర్మాణాలను నిలిపివేయడానికి జిహెచ్ఎంసి అధికారులు తరచూ ఇక్కడికి వస్తే ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లోని వేమిరెడ్డి ఎన్ క్లేవ్లో ఉన్న స్థలం సర్వే నంబర్ 129/68(పైకి) అని సుప్రీంకోర్టు 2017లో తమకు అనుగుణంగా తీర్పునిచ్చిందని, అంతకముందే హైకోర్టు, సిటీ సివిల్ కోర్టు, ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు కూడా ఇదే తరహా తీర్పులు ఇచ్చింది అన్నారు. సుప్రీం తీర్పుతో హైకోర్టు ఇళ్ల నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలంటూ జిహెచ్ఎంసి అనుమతులు పొంది 41 మంది సేల్ డీడ్లతో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా, కోర్టు తీర్పులకు విరుద్ధంగా తాము నిర్మాణాలు చేపట్టలేదు అన్నారు. సుకుమార్ రెడ్డి అనే వ్యక్తి రెవెన్యూ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని అతనిపై చట్టరిత్యా చర్యలు తీసుకొనేలా తాము ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అనుమతులు ఇచ్చిన తర్వాత జిహెచ్ఎంసి నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే జోక్యం చేసుకోవాలని లేదంటే ఆ స్థలం లోకి అడుగు పెట్టవద్దని హైకోర్టు నాట్ టు ఇంటర్ఫేర్ ఆర్డర్ జిహెచ్ఎంసికి ఇచ్చిందన్నారు. అయితే సుకుమార్ రెడ్డి మాటలు విని, కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ జిహెచ్ఎంసి అధికారులు అన్ని అనుమతులున్న తర్వాత నిర్మాణాలు నిలిపివేయాలంటూ ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఈ స్థలం ప్రభుత్వానిదని కోర్టుకు వెళ్ళగా సర్వే నంబరు 129/68(పైకి) ప్రభుత్వానిది కాదని సుప్రీంకోర్టు కూడా తీర్పునిచ్చిందన్నారు. ఇలాంటి సమయంలో కోర్టు తీర్పులను ధిక్కరిస్తూ రెవెన్యూ అధికారులు ఎలా జోక్యం చేసుకుంటారని నిలదీశారు. వేమిరెడ్డి ఎన్ క్లేవ్ ఉన్న స్థలం 129/51, 129/52 కాదని, ఇది 129/68(పైకి) అని అన్ని కోర్టులు తీర్పు ఇచ్చాయని అన్నారు. ఇందులో జోక్యం చేసుకోవడానికి రెవెన్యూ, జిహెచ్ఎంసి కి ఎలాంటి అధికారం లేదన్నారు. తమ నిబంధన గురి చేస్తే కోర్టు ధిక్కరణ కింద కేసు నమోదు చేస్తామని అన్నారు. సుకుమార్రెడ్డిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాలనీవాసులము జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆర్డీఓను కలిసి సుప్రీంకోర్టుల తీర్పు కాపీలను, జీహెచ్ఎంసీ నుంచి పొందిన అనుమతులను, కోర్టు ప్రతులను అందిస్తామన్నారు.

### ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు

# ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేసిన సిసిపిఎస్ పోలీసులు

సోమాజిగూడ /మేజర్ఇ న్యూస్ : ఇటివల విపరీతంగా పెరిగిపోయిన సైబర్ నేరాలపై ప్రజల అవగాహన లేకపోవడం వల్లే సైబర్ నేరగాళ్లు విచ్చలవిడిగా అమాయక ప్రజలను మోసం చేస్తూ కోట్లలో వారిని వంచిస్తున్నారని ఈ విషయంలో సైబర్ నేరగాళ్లు ఏ రకమైనటువంటి మోసాలకు పాల్పడుతున్నారు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు గాను సిసిపిఎస్ లోని టీం 6 బ్రా ఎందం హైదరబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ దారా కవిత , హైదరబాద్ సైబర్ క్రైమ్ ఎస్.హెచ్.వో అర్.జి.శివ మారుతీ, ఇన్స్పెక్టర్ సీతారాములు ల ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లోని బడా గణేష్ వద్ద ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సీతారాములు శిక్షణ తరగతుల లో పాల్గొన్న వారితో మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు ఓటిపి ఫ్రాడ్ తో పాటు వ్యక్తిగత సమాచారాన్ని ఆన్లైన్లో కానీ గుర్తు తెలియని వ్యక్తులతో కానీ ఏమాత్రం షేర్ చేసుకోకూడదని వారికి తెలియజేశారు. ప్రభుత్వ సంస్థలు గాని బ్యాంకులు గానీ ఎవరు కూడా ఆన్లైన్ ద్వారా వ్యక్తిగత వివరాలు అడగరని అదేవిధంగా తెలియని వ్యక్తులతో ఎప్పుడు కూడా బ్యాంకుకు సంబంధించిన గాని వ్యక్తిగత వివరాలను గాని తెలియ చేయకూడదని ఆయన వారికి సూచించారు. ఆన్లైన్ లో గాని వాట్సాప్ లో గాని ఎలాంటి లింకులు పంపిన ఓపెన్ చేయకూడదని దీని



ద్వారా వ్యక్తిగత సమాచారం తస్కరణకు గురి అవుతుందని ఆయన సూచించారు . ఈ ఆన్లైన్ మోసాల ద్వారా చదువుకున్నవారే కాకుండా చదువుకున్న వారు కూడా బలి అవుతున్నారని ఇందులో అప్రమత్తత చాలా అవసరమని అందుకే తాము ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని , ప్రతి ఒక్కరు కూడా ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని సీతారాములు సూచించారు. ఆన్లైన్ ప్లాట్ఫామ్ లలో వ్యక్తిగత సమాచారాన్ని గాని వ్యక్తిగత ఫోటోలను గాని ఏమాత్రం షేర్ చేసుకోకూడదని ఆయన సూచించారు.

## కార్పోరేటర్ లచ్చిరెడ్డిని కలిసిన శ్రీ రామ్‌నగర్ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర కాలనీ సంక్షుమ సంఘం సభ్యులు నూతన కమిటిని ఎన్నుకున్న సందర్భంగా స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వివరిస్తు కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని, సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, భూపతిరెడ్డి, అడ్వైజర్ రంగారెడ్డి, రాదాకృష్ణ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తితో ప్రతి ఒక్కరూ ఆర్థికాభివృద్ధి చెందాలి : కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్వయం కృషితో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృఎద్ధి చెందాలని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ కింగ్స్ టి స్టాల్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి నెలకొల్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీకింగ్స్ ప్రొఫైటర్స్ రవీందర్ బాబు, సురేష్ బాబు, పాస్టర్స్ రాంబాబు, స్వీత్ బాబు, జాన్, చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య గౌడ్, ఎండి రషీద్, మురళి గౌడ్, ఊరడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE : R .R . DISTRICT AT : HAYATHNAGAR**
O.S.No. 167 of 2024
Between:
Chellamma Charles ...Plaintiff
And
Chitrala Jagadish & others ..Defendants
To,
All Concerned
Take notice that the plaintiff filed the above suit for declaring her as the owner and possessor of the suit schedule property being the legal heir of Late Sucharitha Charles who died on 04-09-2014. The above Suit is posted to 02-04-2024. If any person or persons has any objection with regard to the claim of the plaintiff, they may appear before the Hon'ble Court on the said date at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of Open Plot No.36, admeasuring 202 Sq.Yds or 168.88 Sq.Mtrs. situated at Munaganoor Village, and Grampanchayat, Hayathnagar Revenue Mandal Ranga Reddy District and bounded by: NORTH: Plot No. 35, SOUTH: Plot No.37, EAST: Plot No.43, WEST: 30' wide Road
// BY ORDER OF THE COURT //
**K.SATISH KUMAR,**
Advocate,
SRL Colony, Road No.7, Kothapet,
Hyderabad - 500035, Phone : 9032004959,
Counsel for the Plaintiff

# మల్‌రెడ్డి రాంరెడ్డికి అక్కలి మధుకర్‌రెడ్డి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ ప్రజా పాలనకు సబ్బండ వర్గాల నుంచి విశేష స్పందన
- బిఎన్‌రెడ్డినగర్ కాంగ్రెస్ నాయకులు మధుకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డిని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కలి మధుసూదన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మల్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసిన మధుకర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి మరిచిపోదని అందులో భాగంగా పార్టీ పటిష్టతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటు ప్రజల మనిషిగా పేరు పొందిన మల్‌రెడ్డి రాంరెడ్డికి కార్పోరేషన్ చైర్మన్ రావడం సంతోషదాయకమన్నారు. మల్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రహదారులు కొత్త అందాలను సంతరించుకోవడంతో పాటు పలు ప్రాంతాలలో అభివృద్ధికి నోచుకోని రోడ్లకు మహర్దశ చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఈటలకు కార్పోరేటర్ రాగుల పుట్టిన రోజు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమాజీ మంత్రి, మాల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్ధి ఈటెల రాజేందర్‌కు వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈటెల పుట్టిన రోజును పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలతో కలిసి షామీర్‌పేట తరలిశెల్లిన రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఈటెలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జనం కోసం నిరంతరం పరితపించే జనం మెచ్చిన నేత ఈటెల అని అలాంటి నాయకుడు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ సందర్బంగా రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెవైయం నాయకులు భార్గవ్‌తేజ, మదు, అరవింద్ తదితరులు ఉన్నారు.

# నౌహీరా షేక్ అరెస్ట్ అంటూ తప్పుడు ప్రచారం

### సుప్రీం కోర్టు న్యాయవాది వర్రప్రసాద్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నౌహీరా షేక్ అరెస్ట్ అయినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని సుప్రీం కోర్టు న్యాయవాది, హీర గ్రూప్స్ లీగల్ హెడ్ వర ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన బంజారాహిల్స్లోని హీరా గ్రూప్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హీరా గ్రూప్కు సంబంధించిన ఆస్తులను అమ్మి ఇన్వెస్టర్లకు బకాయిలు చెల్లించాలని సంస్థ చైర్పర్సన్ నౌహీరా షేక్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ప్రయత్నాలను అడ్డుకునేందుకు కొంత మంది తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు.హీరా గ్రూప్ అధినేత్రి నౌహీరా షేక్పై ఈడీ చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుండగా సదరు కోర్టు వెబ్సైట్లో నౌహీరా షేక్ అరెస్ట్ అంటూ ఏకంగా కోర్టు వెబ్సైట్లోనే వివరాలు నమోదు చేసి తప్పుడు ప్రచారానికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ చర్య తీవ్రమైన నేరమని దీనిపై తక్షణమే నాంపల్లి సెషన్స్ కోర్టులో సంప్రదించగా అక్కడి సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళనకు గురైనట్లు ఆయన తెలిపారు. కోర్టుకు సంబంధం లేకుండా వివరాలు ఎలా అప్లోడ్ అయ్యాయో అర్థం కానీ పరిస్థితి నెలకొందని ఇది తీవ్ర నేరంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల ఈడీ నౌహీరా షేక్ బెయిల్ రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ను కోర్టు తిరస్కరించిందని తెలిపారు. అయితే తీర్పు రావడానికి మూడు రోజుల ఈ నెల 15న షార్ట్ ఆర్డర్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు నౌహీరా షేక్ అరెస్ట్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ప్రారంభం అయ్యాయన్నారు. వాస్తవానికి నౌహీరా షేక్ బెయిల్రద్దు కాలేదని కేవలం రాజకీయంగా ఆమెను దెబ్బతీయడంతో పాటు ఇన్వెస్టర్లలో గందరగోళాన్ని సృష్టించేందుకే కొంత మంది రాజకీయ నేతలు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నౌహీరా షేక్ హైదరాబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేయబోతున్న తరుణంలో ఆమె కక్షపూరితంగా ఎంఐఎం నేతలు ఈ విష ప్రచారానికి పూనుకున్నారని వారిపై పరువు నష్టం దావా వేస్తామని తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో న్యాయవాదులు రఘుబాబు, హేమాజాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాడిసన్ హోటల్ డ్రగ్ కేసులో పరారీలో ఉన్న ఏ13 డ్రగ్ ఫెడ్లర్ అరెస్ట్

### వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో ఏ13 అబ్దుల్ రెహమాన్ ను అరెస్ట్ చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. అతనితో పాటు నరేందర్ అనే ఢిల్లీకి చెందిన మరొక నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. వీళ్ల నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ, జాగ్వార్ కారు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితులు ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో విక్రయిస్తున్నారని డీసీపీ వినీత్ తెలిపారు. హైదరాబాద్ లో 15 మంది ఏజెంట్ల సాయంతో యువత టార్గెట్ గా డ్రగ్స్ విక్రయిస్తున్నారు .పబ్బులకు వెళ్లే యూత్ ను టార్గెట్ చేసుకుని డ్రగ్స్ విక్రయించారు. హైదరాబాద్ తో పాటు గోవా, బెంగళూరు ముంబయి వంటి మెట్రో నగరాలు పబ్ కల్చర్ ఉన్న ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ పై నగరంలో అరు డ్రగ్ కేసులు నమోదు ఉన్నాయి. గచ్చిబౌలి, మలక్ పేట్ , చాదర్ ఘట్, యాదగిరిగుట్ట పీఎస్ లో కేసులు ఉన్నాయి. డ్రగ్స్ అమ్మగా వచ్చిన ఆదాయాన్ని రెహమాన్ విలాసవంతమైన కార్ల కొనుగోలుకు ఖర్చుపెట్టాడు. డ్రగ్స్ అమ్మగా వచ్చిన డబ్బుతో కార్లు కొనుగోలు చేయడానికి నరేందర్ సహకరించేవాడు.రెహమాన్ ఫైజల్ అనే డ్రగ్ ఫెడ్లర్ కింద పనిచేస్తాడు. డ్రగ్స్ కింగ్ ఫిన్ ఫైజల్ గోవా జైల్లో ఉన్నాడు. అతని ఆదేశాల మేరకు రెహమాన్ డ్రగ్స్ విక్రయిస్తున్నారు. ఫైజాల్ ను పీటి వారింట్ పై హైదరాబాద్ కు తీసుకొస్తాం. రాడిసన్ పబ్ కేసులో వహీద్ అనే వ్యక్తి సయ్యద్ రెహమాన్తో డ్రగ్స్ కొనుగోలు చేశాడు. రాడిసన్ పబ్ కేసులో మీనన్ యువతికి రెహమాన్ డ్రగ్ సప్లయ్ చేశాడు. రాడిసన్ పబ్ కేసులో ఇప్పటి వరకు ఇద్దరు పరారీలో ఉన్నారు. కోర్టు నుండి అనుమతి వచ్చాక రాడిసన్ పబ్ కేసులో పట్టుబడిన వారికి మళ్లీ బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలు చేస్తాం.రెహమాన్ కు నైజీరియన్లతో కూడా సంబంధాలు ఉన్నట్టు తమ విచారణలో తేలిందని డీసీపీ వినీత్ అన్నారు.

# పద్మశాలీల రాజకీయ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పడాలి

- పద్మశాలి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- ఒక రాజ్యసభ , నాలుగు శాసనమండలి, ఆరు కార్పొరేషన్లను కేటాయించాలి.
- అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర జనాభాలో 12% ఉన్న పద్మశాలీల ఆర్థిక పరిపుష్టి కొరకు పద్మశాలి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సూర్య పల్లి రవికుమార్ లు మాట్లాడారు. పద్మశాలి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు తగినన్ని నిధులు ప్రభుత్వం ప్రతి ఏటా సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలీల రాజకీయ అభ్యున్నతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రాజ్యసభ, నాలుగు శాసనమండలి ,ఆరు కార్పొరేషన్ లకు చైర్మన్లను కేటాయించాలని కోరారు. తాము ఆర్థికంగా బలహీన పరిస్థితుల్లో ఉన్నందున చట్టసభలకు పోటీ చేయలేక వెనకబడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారానికి ఒకరోజు విధిగా చేనేత దుస్తులను ధరించేలా ప్రభుత్వం నిబంధనలు తేవాలని కోరారు ఒక చేనేత వస్త్రం కొంటే ఒక పూట నేతన్న కుటుంబానికి ఆహారం అందించినట్లే అవుతుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ నవీన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

### శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని, వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరసమైన ధరలతో వినియోగదారులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ లోని కేవీఆర్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్ల్ బ్రో టేస్టీ డ్రింక్స్ (చెరుకు రసం) ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగ ఏర్పాటు చేసిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నిర్వాహకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకం



హైదరాబాద్, మార్చి 20, 2024: శ్రీ సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధన భట్టాచార్యుల మరియు వారి పరివారంచే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకంకార్యక్రమం జరిగినది. అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి 3వ పుష్కర, 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు స్వామి వారి అభిషేకము,తిరువీది, నిత్య హోమం జరిగినది. ఈ కార్యక్రమం పద్మవిభూషణ్మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులతో పాటు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అభిషేకాన్ని తిలకించి తరించి పోయారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద పండితులు వేద ఆశీర్వచనములు అందజేశారు.

### ఘనంగా మధురానగర్ ఇండోర్ స్టేడియం వార్షికోత్సవ వేడుకలు

### - క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



వెంగళరావునగర్, మేజర్న్యూస్: మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఇటీవల కాలనీ పిల్లలకు, మహిళలకు, సీనియర్ సిటిజెన్స్కు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీలోని దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియం 25వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాలనీ సామాజిక భవనంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పి.మనోజ్కుమార్, ప్రముఖ సినీ నటులు శివాజీరాజా, జె.రామకృష్ణచౌదరితోపాటు స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు తదితరులు పాల్గొని విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో సంక్షేమ సమితి అధ్యక్షులు కోడే సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణ చక్రవర్తి, కార్యవర్గ సభ్యులతోపాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

# అంబరాన్ని తాకిన భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబరాల మహోత్సవాలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి,తెలంగాణ రాష్ట్ర భాషా-సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో రవీంద్ర భారతి మెయిన్ హాల్‌లో మంగళవారం ఉదయంనుంచి రాత్రివరకు కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ (యు.ఎస్.ఏ.),విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో దేశ,విదేశాలనుంచి పలువురు ప్రముఖులు తరలివచ్చి, కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తితో తిలకించారు. ఈ సందర్భంగా పలువురు దాతలు ముందుకువచ్చి,వి.కె.ఎఫ్.ఎస్.టి. సారథ్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో తనవంతు కృషి చేశారు. ఈ మహోత్సవాల సంబరాలు విశ్వ కళా విరాట్ ,ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత,సహస్ర మహోత్సవ సామ్రాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షతన, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. . ఈ మహోత్సవ సంబరాల్లో భాగంగా తిరుపతికి చెందిన లక్ష్మిప్రియ నృత్యా కళాకారిణిచే స్వాగత నృత్యంను ఎంతో చక్కగా ప్రదర్శించారు. అదేవిధంగా వరంగల్‌కు చెందిన అంతర్జాతీయ నృత్య దర్శకురాలు వెంపటి శ్రావణి శిష్య బృందం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు "నభూతో నభవిష్యత్తు"ను తలపించింది. ఈ సందర్భంగా డా. శ్రీశాంతి కృష్ణ ఆచార్య బృందం,పలువురు ముఖ్య అతిథులచే ప్రత్యేకంగా సి.సి.ఎస్. విభాగం టీమ్ -5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ గారికి ఆత్మీయ గౌరవ సన్మాన సత్కారంను ఎంతో చూడముచ్చటగా, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పద్ధతిలో సగౌరవంగా స్వాగత సత్కార కార్యక్రమాన్ని ఎంతో రమణీయంగా,కమనీయంగా నిర్వహించారు. అదేవిధంగా ఈ సంబరాల మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమెరికా దేశం ఏడిసన్ న్యూజెర్సీలోగల ఎల్. అండ్ టి. కంపెనీ సి.ఈ.ఓ.లు వినోద్ కుకూనూర్,గురజపు వరప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరినికూడ డా. శాంతికృష్ణ ఆచార్య భారతీయ సంస్కృతి,సాంప్రదాయం పద్ధతిలో ఘనంగా సత్కరించారు. అంతేగాక ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. వేలు ఆనందాచార్యులు,సరస్వతి మాతా ఉపాసకులు దైవాజ్ఞ శర్మ,ప్రఖ్యాత దేవాలయాల ప్రతిష్ట డా. పోలోజు భాస్కరాచార్యులు,ప్రముఖ అస్ట్రాలజీ నిష్ణాతులు డా. విష్ణు ఆచార్యులు,వి.కె.ఎఫ్.ఎస్.టి. అధ్యక్షులు చింతాడ నరేంద్రకుమార్,ప్రముఖ పారిశ్రామికవేత్తలు టి. వేంకటేశ్వరరావు, పి.వి.ఆర్.కె.ప్రసాద్,డా. డాకోజీ పద్మ బాలాజీ,జాతీయ అర్చరీ గోల్డ్ మెడలిస్ట్ లక్ష్మణ్, సోషల్ వర్కర్ నాయుడు,పట్నాల ఇందిర,మామిడి అనితారెడ్డి తదితరులను డా.శాంతికృష్ణ ఆచార్య ప్రత్యేకంగా శాలువాకప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కళాకారులు, ఆత్మీయులు,కళాభిమానులు,శ్రేయోభిలాషులు, బంధు,మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.సి.ఎస్. విభాగం టీమ్-5 ఏ.సి.పి. కె. ఎం. కిరణ్‌కుమార్ కళాకారులనుద్దేశించి మాట్లాడుతూ డా. శాంతి కృష్ణ ఆచార్య జీవితం ఎంతో కష్టాలతో కొనసాగిందని,నేటి కాలంలో అందరు ఏదో రంగంలో ప్రవేశించి, బాగా డబ్బులు సంపాదించుకుని విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ఆశిస్తారని, అయితే డా. శాంతి కృష్ణ ఆచార్య ఆశయం అలా కాదని,ఆయనమాత్రం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు మంట గలుపుతున్న నేటి కాలంలో ఈ రంగానికి పునర్జన్మను ప్రసాదించేందుకు సాక్షాత్తూ ఆ విశ్వకర్మ భగవానుడే, డా. శాంతి కృష్ణను ఈ రంగంలోకి దింపినట్లు కనబడుతుందన్నారు. భారతీయ సంస్కృతి,సాంప్రదాయాన్ని నిలబెటడంలో ఎంతో శ్రమించవల్సి ఉంటుందని, ఇతర రంగాల్లో పెద్దగా శ్రమించవల్సిన అవసరం ఉండదన్నారు. డా. శాంతి కృష్ణ ఆచార్యలాంటి వారు మరెందరో తయారు కావల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా.శ్రీశాంతి కృష్ణ సేవా సమితిద్వారా డా.శాంతికృష్ణ ఆచార్య దేశ,విదేశాల్లో ఇప్పటివరకు సుమారు 10వేలకుపైగా కార్యక్రమాలను నిర్వహించి,గిన్నీస్ వరల్డ్ రికార్డ్సను సృష్టించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. డా. శాంతి కృష్ణ యధావిధిగా మరిన్ని సేవా,భారతీయ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, భారతీయ కళాకారులకు మరింత అండగా నిలిచి,వారిలో మరింత భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆ విశ్వ కర్మ భగవంతుడిని ప్రార్థిద్ధామన్నారు. చివరంగా డా. శాంతి కృష్ణ ఆచార్య,మహోత్సవ సంబరాలకు విచ్చేసిన దేశ,విదేశీ ప్రముఖులకు,పారిశ్రామిక వేత్తలకు, కళాభిమానులకు, ప్రముఖులకు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఉన్నతాధికారులకు, కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్, విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్‌లకు, దాతలకు, కళాకారులకు,సాంస్కృతిక బృందానికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. శాంతి కృష్ణ ఆచార్య తెలిపారు.

# ఆటోనగర్ డైలీ పార్సిల్ సర్వీస్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః వనస్థలిపురం ఆటోనగర్‌లో ఆటోనగర్ డైలీ పార్సిల్ సర్వీస్‌అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల్లో ప్రజలకు సరుకులను చేరవేస్తు సేవలు అందిస్తున్న ట్రాన్స్‌పోర్టు యజమానుల సేవలు అభినందనీయమన్నారు. సరుకులను మరింత వేగంగా అందించే విధంగా ముందుకు సాగాలని, ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం కావాలన్న, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ రాజేందర్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, ఆటోనగర్ డైలీ పార్సిల్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రకాష్, వైస్ ప్రసిడెంట్ శివకుమార్, జనరల్ సెక్రటరీ పి. పిచ్చయ్య, జాయింట్ సెక్రటరీ సిహెచ్. సుధాకర్‌రావు, కోశాధికారి ఎస్. సునీల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి. అరవింద్, యం. ప్రభాకర్, ట్రాన్స్‌పోర్టు ఓనర్స్ అండ్ ఫెర్టిలైజర్ గోడౌన్స్ ఇన్‌చార్జిలు, కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్,బీజేపి నాయకులు, కార్యకర్తలు

ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. డివిజన్‌లోని పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు బుదవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ మాజి అధ్యక్ష్యులు ఎర్ర కృష్ణ కుమార్‌తో పాటు ఆయన ఆద్వర్యంలో పార్టీలోకి వస్తున్న 150 మందికి రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా వారికి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డలోని తన నివాసంలో కృష్ణ కుమార్ మాట్లాడుతూ మా నాయకుడు స్వర్గీయ పీజేఆర్ నాయకత్వంలో ప్రజా సేవలో పాలుపంచుకోవడంతో పాటు తదనంతరం పీవీఆర్ వెన్నంట ఉంటు గత 22 యేండ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాము. నాయకుడి బాటలో నాడువాలన్న ఆలోచనతో కొద్ది మాసాల ముందు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మేమంతా బీఆర్ఎస్ పార్టీలో చేరాము. అక్కడ గౌరవం దక్కకపోవడం ఒక కారణం అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా పాలనలో మావంతు కృషి



చేయాలన్న తలంపుతో నేడు తిరిగి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గంట మల్లేష్ , సర్దార్, సురేష్ , హరికృష్ణ , బిక్షపతి, దీపక్, శివకుమార్, కాంబ్లీ కుమార్, పార్టీ నేతలు భవాని శంకర్, మోసిన్ ఖురేషి , పోతరాజు నర్సింగ్, రవి గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నూతన గవర్నర్ సి.పి. రాధా కృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వకుళా భరణం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా, పదవీ భాధ్యతలు చేపట్టిన, శ్రీ సి.పి. రాధా కృాఎష్ణన్ ను రాజ్ భవన్ లో బుధవారం నాడు కలిసి, రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణ మోహన్ రావు పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అంతకుముందు రాజ్ భవన్ లో జరిగిన, నూతన గవర్నర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో వకుళాభరణం పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానని తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటు పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా కలిసి కట్టుగా ముందుకు సాగుదామని ఆయన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలిపారు. తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాంరెడ్డిని పలువురు ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్దవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ కార్యాలయంలో ఎల్బీనగర్ ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలి సంబందిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని ఎప్పటిప్పుడు పరిష్కరించేందుకు ముందుకు సాగుతానని మల్‌రెడ్డి రాంరెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ ప్రత్యేక పాలన నుంచి బయటపడి పేదలకు అనుకూలమైన ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వాగ్దానం చేసినహామీలను నెరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాబోయే పార్లమెంట ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 14కు పైగా ఎంపి స్థానాలలో విజయం సాధించబోతుందని మల్‌రెడ్డి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు సుమైరా ఖాన్‌కు స్కాలర్‌షిప్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు షారూఖ్ ఖాన్ లా ట్రోబ్ విశ్వవిద్యాలయం పీహెచ్డీ స్కాలర్షిప్ ను సుమైరా ఖాన్కు న్యూఢిల్లీలో సోమవారం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ అందజేశారు. ఈమె న్యూఢిల్లీకి చెందిన విద్యార్థి. ఈ స్కాలర్షిప్ కింద నాలుగు సంవత్సరాల కాలానికి 225,000 (ఏయూడీ) దక్కనుంది. ఈ సందర్భంగా షారుక్ ఖాన్ మాట్లాడుతూ భారతీయ సమస్యలు మాత్రమే కాకుండా ప్రపంచ సమస్యల పరిష్కారం కోసం భారతీయ మహిళల అభివృాఎద్ధికి తోడ్పాటు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. బలహీనమైన కమ్యూనిటీల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచాలనే సుమైరా అభిరుచి స్ఫూర్తిదాయకం అన్నారు. శాస్త్రీయ అధ్యయనం ద్వారా జీవితాలను మెరుగుపరచాలనుకునే ఇతర భారతీయ మహిళలకు ఆమె ప్రయాణం అద్భుతమైన పాఠమన్నారు. ఈ సందర్భంగా లా ట్రోబ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ మాట్లాడుతూ షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్షిప్పు ఒక విద్యార్థికి కొనసాగించడం గర్వంగా ఉందన్నారు. అత్యంత బలహీనంగా ఉన్న కొంతమందికి మద్దతు ఇవ్వడమే మా లక్ష్యమన్నారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రపంచంలో అత్యంత సవాలుగా ఉన్న కొన్ని సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి షారుఖ్ ఖాన్తో లా ట్రోబ్ కలిగి ఉన్న బలమైన సంబంధానికి, భాగస్వామ్యానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సుమైరా ఖాన్ మాట్లాడుతూ షారుక్ ఖాన్ స్కాలర్షిప్ అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది నా జీవితాన్ని మార్చి వేయనుందన్నారు. లా ట్రోబ్ గ్లోబల్ కమ్యూనిటీ ఆఫ్ పరిశోధకులతో పరస్పర చర్య చేయడానికి సంతోషిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ డైరెక్టర్ మితు భౌమిక్ మాట్లాడుతూ భారతీయ మహిళలకు విద్యావకాశాలను మరింతగా పెంచేందుకు లా ట్రోబ్ అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్షిప్ని మొదటిసారి గోపిక కొత్తంతరాయిల్ భాసి అందుకున్నారు. తన పీహెచ్డీ మొదటి సంవత్సరాన్ని తేనెటీగ వైరస్ల కోసం ఫీల్డ్-డిప్లాయబుల్ డయాగ్నస్టిక్ టెస్టో, తేనెటీగ ఆరోగ్యానికి సహాయపడే చికిత్సలను అభివృాఎద్ధి చేసే లక్ష్యంతో పూర్తి చేసింది.

# గీతమ్‌లో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం







హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), హైదరాబాద్ బుధవారం 'ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.'పరిశుభ్రమైన నోరే..ఆరోగ్యకరమైన దేహం'అనే ఇతివృాఎత్తంతో జరిగిన ఈకార్యక్రమం లో రూట్ కెనాల్, ఫేషియల్ ట్రామా కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాము నోముల ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నోటి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు . నోటి ఆరోగ్యం, దేహిక ఆరోగ్య సమస్యల మధ్య సంబంధాన్ని డాక్టర్ రాము ప్రస్తావిస్తూ, నోటి నుంచి బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంద న్నారు, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల వ్యాధి, నోటి దుర్వాసన వంటి సాధారణ దంత సమస్యలన నివారించడంలో క్రమబద్ధంగా బ్రష్ చేసుకోవడం, ఫ్లాసింగ్ వంటి మంచి నోటి పరిశుభ్రత పద్ధతులను ఆయన వివరించారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ కె. మౌనిక మాట్లాడుతూ, సరైన జీర్ణక్రియ, ఆత్మగౌరవం, ఇరుగు పొరుగుతో సులువుగా కలవడం వంటి వాటి కోసం నోటిని ఆరోగ్యకరంగా ఉంచుకోవడం ఎంతో అవసరమ న్నారు. రోజుకు రెండుసార్లు మెత్తటి బ్రష్తో పళ్లు తోడుడం, నాలుకను ప్రతిరోజూ శుభ్రం చేయడం, చక్కెరను పరిమితంగా తీసుకోవడం, దంత వైద్యుడిని క్రమం తప్పకుండా సందర్శించడం, మరెన్నో నోటి పరిశుభ్రత పద్ధతులను ఆమె వివరించారు.గీతం స్టూడెంట్ లెఫ్ట్, గీతం ఫార్మసీ స్టూడెంట్ అసోసియేషన్ (జీపీఎస్ఏ) సహకారం తో నిర్వహించిన నోటి ఆరోగ్య అవగాహన శిబిరంలో అతిథులు ఇద్దరూ పాల్గొని, తగు సూచనలు చేశారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని ఈ కార్యక్రమాలను సమన్వయం చేశారు.నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, సాధారణ ఆరోగ్యానికి దానికి ఉన్న సంబంధం గురించిన అవగాహన, పెంపొందించడానికి ప్రతియేటా మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకు ంటారు. నోటి పరిశుభ్రత పద్ధతులను ప్రోత్సహించడంపై దృాఎష్టి పెడతారు.

# మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కష్టపడి పనిచేసి గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు కోరారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృాఎద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృాఎద్ధికి సహకరించారని దీనికి కృాఎతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## నిజాం కళాశాలలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాం కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు . బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ అధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ నినాదం తో అహగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువతలో ఐక్యతను ఆటల పోటీలు యువకులు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులో క్రీడారంగంలో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా, కులం, మతం పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భగత్ సింగ్ కోరుకున్న అసమానతలు, వివక్షలు లేని సమాజాన్ని నిర్మించాలని ఇప్పుడు ఇచ్చారు. విద్యార్థులు మతోన్మాదంపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జావేద్, ఎస్ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లేనిన్ ,అశోక్ రెడ్డి , ఎం కళాశాల అధ్యక్ష కార్యదర్శులు విగ్నేష్,అభిమన్యు కార్యకర్తలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూపేష్ గుప్తా నగర్ అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ-బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. మార్చి 9 నుండి 23 వరకు 15 రోజులు తో పాటు పోషణ పక్షం కార్యక్రమాలు కొనసాగుతాయని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ తెలిపారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వార్డ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా, ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలలో రక్తహీనత లేకుండా ఉండటానికి పోషకాహార విశిష్టతను తల్లులకు వివరించారు. పాలు పండ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు పిల్లల పెరుగుతలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి ,ఎస్ రేణుక, వరలక్ష్మి ,జే రేణుక ,భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు ధనమ్మ, రవళి ,సంగీత తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 20, 2024: తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు మోహన్ గౌడ్, తుక్కుగూడ కౌన్సిలర్ యాదగిరి రెడ్డి తో పాటుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలాక్సీ ఏ35 5జీ విడుదలతో మిడ్-ప్రీమియం విభాగంలో బలోపేతం చేయనున్న శాంసంగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశవు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ బుధవారం అద్భుతమైన అభిష్కరణలతో కూడిన గెలాక్సీ వీరిరి 56, 935 50లను విడుదల చే స్తు న్న ట్లు వెల్లడించింది.నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్- రక్షణ ఏఐ ద్వారా మెరుగుపర చబడిన కెమెరా ఫీచర్లు అనేక ఇతర కొత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్-సిస్టెంట్ సెక్యూరిటీ సాల్యూషన్ శాంసంగ్ వాక్స్ వాల్ట్తో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్ తో సహా మరెన్నో నూతన ఫీచర్స్ ను కలిగి ఉంటాయి.గత రెండు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్మార్ట్ ఫోన్ సిరిస్ గెలాక్సీ ఏ సిరీస్ నిలిచింది. ఎంజెడ్ వినియోగ నడుము అపూర్వమైన ఆదరణను పొందింది. గెలాక్సీ ఏర5 56 ఏ 35 ఎస్జీ విడుదల ప్రతిష్టాత్మక ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. గెలాక్సీ ఎరిపి 235 5జీ 5జీ స్మార్ట్ ఫోన్ సెగ్మెంట్, దేశంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మిడ్- ప్రీమియం రూ. 30,000-రూ. 50,0001 సెగ్మెంట్లో మా నాయకత్వాన్ని ఏకీకృాఎతం చేయడం లో మాకు సహాయపడతాయని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఘఫ్రన్ అలం అన్నారు. మొదటి సారి, గిలాక్షీ ఏ55 56 ఒక మెటల్ ఫ్రేము పొందుతుంది. గెలాక్సీ 235 5జీ కి ప్రీమియం గ్లాస్ బ్యాక్ కలిగి ఉంది. ఈ పోస్టు మూడు: అధునాతన రంగులలో అందుబాటులో ఉన్నాయి-అవి అసమ్ లిక్. అమ్ ఐస్ బ్లూ నేవీ లో లభిస్తాయి. ఐపి 67 రేట్ చేయబడ్డాయి. అంటే మీటర్ మంచినీటిలో 30 నిమిషాల వరకు తట్టుకోగలవు అది దుమ్ము ఇసుకను నిరోధించడానికి కూడా నిర్మించబడ్డాయి.56-అంగుళాల ఎచ్ డి + సూపర్ అమోలెడ్ డిస్ప్లే కనిష్టీకరించిన బెజెల్స్, 120 రిఫష్ రేట్ చాలా మృాఎదువైన పనితీరును అందిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్లు ముందు వెనుక కాన్నింగ్ క్లాస్ విక్టస్-రక్షణతో వస్తాయి. గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఎ35 5జీ తో, శాంసంగ్ నాలుగు తరాల వరకు అండ్రాయిడ్ ఓఎస్ అప్గ్రేడ్లను ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలను అందిస్తుంది. అన్ని తాజా గెలాక్సీ ఆండ్రాయిడ్ పీచర్లతో పరికరాలను ఉంచడం ద్వారా వాటి జీవితచక్రాన్ని అప్టిమైజ్ చేస్తుంది.ఇతర ఆఫర్లు: శాంసంగ్ వాలెట్ మొదటి విజయవంతమైన పై రూ. 250 విలువైన అమెజాన్ వోచర్ను పొందండి.యుట్యూబ్ ప్రీమియం: 2 నెలలు ఉచితం (ఏప్రిల్ 2025 వరకు)మైక్రోసాఫ్ట్ 355: మైక్రోసాఫ్ట్ 365 బేసిక్ 6 నెలల క్లౌడ్ స్టోరేజ్ (100 జీబి వరకు, జూన్ 30, 2024లోవు రిడెంప్షన్ ను ఆఫర్ చేయండి),255 5జీ గెలాక్సీ ఏ35 5కొనుగోలుదారులు శాంసంగ్ ప్రత్యేకమైన భాగస్వామి స్టోర్లు, శామ్ సంగ్. కామ్ ఇతర ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి.

## హౌజింగ్ బోర్డు స్థల కబ్జాపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన రహీంపురా సి.ఐ.బి. క్వార్టర్స్ ప్రతినిధులు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం మంగళ్‌హాట్ డివిజన్ రహీంపురాలోని సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలంను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని,అట్టి స్థలాన్ని కాపాడి, స్థానికుల అవసర నిమిత్తం కళ్యాణ మండపంను నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ స్థానిక సూర్య యూత్ అసోసియేషన్,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరమ్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లనుకల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు ఇద్దరు మంత్రులు స్పందించి, ఇక్కడి స్థలం కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వారు తగిన హామీ ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా గన్‌ఫౌండ్రి డివిజన్ ఇసామియాబజార్‌లోని మేఘరాజ్ భవన్‌వద్దగల ఖాళీ ప్రాంతంలో అంగన్‌వాడి కేంద్రాన్ని,మహిళా భవన్‌ను నిర్మించేందుకు తగిన నిధులను కేటాయించాలని ఫోరం కన్వీనర్ బద్దం సతీష్ గౌడ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. అనంతరం సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జైరాం,ఉపాధ్యక్షులు పరమేష్‌కుమార్,వినోద్‌కుమార్, జాన్సన్ రిచర్డ్,ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గతంలో సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకి సంబంధించిన ఖాళీ స్థలాన్ని కబ్జా కాకుండా గృహ నిర్మాణ బోర్డు తరపున ప్రహరీ గోడను నిర్మిస్తుండగా, కబ్జాదారులు సంబంధిత కాంట్రాక్టర్‌ను భయభ్రాంతులకు గురిచేసి, నిర్మాణ పనులను అడ్డుకున్నారని వారు గుర్తు చేశారు. ఈ ఖాళీ స్థలంలో నిరుపేదలందరికి ఎంతో ఉపయోగపడేవిధంగా కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,పొన్నం ప్రభాకర్‌లను కోరారు.

## శ్రీశ్యామ్‌బాబా నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ఃఅమలక ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం ఉదయం శ్రీశ్యామ్ బాబా ఫాల్గుణ మేళా,నిషాన్ యాత్రకు బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు కాచిగూడవద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆశిష్ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్‌రావు,రాజశేఖర్,రాజరాం,ఆశిష్ వ్యాస్,జనార్ధన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా ,తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం లో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్‌శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేకర్ రావు ,సుమన్ యాగంటి ,రాంగోపాల్ రెడ్డి ,రాజ బురడి ,గణేష్ గిరి ,రేవంత్ రాగం ,బిట్ల రమేష్ ,సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు , ,వెంకటి రవి కుమార్ ,బాల భాస్కర్ రావు ,యోగానంద్ ,నాగేంద్రనాథ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు.

## ఉగాది కవితల పోటీలకు ఆహ్వానం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో రాబోయే క్రోది నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలకు ఆసక్తి గల కవులు, రచయితలు పోటీలలో పాల్గొనాలన్నారు. ప్రధానంగా సామాజిక స్పృహ కల్గిన అంశం రాయొచ్చు అని, కవిత 10 నుండి 35 లైన్లకు మించరాదని, కవిత కొత్తదై ఉండాలని మూర్తి వివరించారు. ఇతర గ్రూప్‌లలోను పత్రికలు, సామాజిక మాధ్యమాలలో ప్రచురితమై ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. పోటీలకు పంపిన కవితలను విజేతలన ప్రకటించే వరకు మరే ఇతర చోట్ల పోస్ట్ చేయరాదన్నారు. కవితలను ఉగాది కవితల పోటీ తేదీ స్పష్టంగా వేసి ఏప్రిల్ 5వ తేదీ రాత్రి లోగా పోస్టు చేయాలని తెలిపారు. రాసిన కవిత తమదే అన్నట్లు ఎవరిది కాపీ కాదని తెలుపుతు ఒక లెటర్ కూడా దీంతో జతపరిచాలని, సమయం దాటిన తర్వాత వచ్చిన కవితలు పరిశీలనలోకి తీసుకోబడవన్నారు. తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనని, సరైన సమయంలో వచ్చిన కవితలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన వాటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు మూర్తి తెలిపారు. కవితల పోటీలకు ప్రవేశ రుసుము వంద రూపాయలు నిర్ణయించామని, కవితలు పంపడంతో పాటు ఇతర వివరాలకు 8919416798 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని మూర్తి వెల్లడించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కుషాయిగూడ లోని సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అతి తక్కువ ఫీజులు తీసుకొని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృాఎషి చేస్తున్న డాక్టర్ అన్వేష్ ను అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ ప్రారంభించిన అణతి కాలంలోనే 1500 ఇన్ పేషెంట్లకు, 5,000 పైగా ఔట్ పేషెంట్లకు వివిధ రకాల సేవలను, శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హాస్పిటల్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపార దృాఎక్పథంతో కాకుండా సామాజిక బాధ్యతతో సేవలందిస్తున్న సన్ సీడ్ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. తక్కువ ధరకు కార్పొరేట్ స్థాయిలో చికిత్సలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ సేవలను క్షేత్రస్థాయిలో విస్తరించి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. డాక్టర్ అన్వేష్, డాక్టర్ బానుచందర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ పావని లు సుమారు 300 మంది పేషెంట్లకు వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్, డెర్మటాలజీ తదితర సమస్యలకు సలహాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిబ్బంది కాప్రా లయన్స్ క్లబ్ ప్రతినిధులు సురేష్ కుమార్, హరీష్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన కార్బైడ్ ఇథైన్‌తో మాగబెట్టిన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ సిటీ పోలీసులు, ఫూడ్ సేఫ్ట్ అధికారులుకల్సి బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో,వేర్‌హౌస్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించగా, అందులో రసాయన మందులను మామిడి పండ్లమీద చల్లి,మామిడి కాయలను పండ్లుగా మార్చుతున్నట్లు తగిన సమాచారం లభించడంతో, బుధవారం సంబంధిత అధికారులుకల్సి దాడులు నిర్వహించి, ఐదుగురు నిందితులను పట్టుకుని,సుమారు 13లక్షల విలువైన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, ఇన్ స్పెక్టర్ బి. బాలస్వామి, జాకీర్ హుస్సేన్, అల్లె నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : నగరంలో ప్రజలకు పార్కింగ్ ఇబ్బందులు లేకుండా పూర్తి ప్రణాళికను తయారు చేయాలని, అందులో ఆర్గనైజింగ్ పార్కింగ్ పై ప్రత్యేక దృాఎష్టి సారించాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరంలో ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్య పై చర్చించారు. కాంప్రహెన్సివ్ పార్కింగ్ పాలసీ తయారు చేయుటకు అధికారులు విధివిధానాలను సిద్ధం చేయాలన్నారు. టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ తో పాటు భారీ వాహనాలు ఎక్కడ ఎక్కడ పార్క్ చేయడానికి అవకాశం ఉందో అలాంటి అనువైన స్థలాలను గుర్తించాలని చీఫ్ సిటీ ప్లానర్ నీ ఆదేశించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఇప్పటికే స్థలాలు గుర్తించినప్పటికీ సరైన నిర్వహణ లేకపోవడం మూలంగా పార్కింగ్ వినియోగించుకోవడం లేదని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 4 వీలర్ పార్కింగ్, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక స్థలాలు గుర్తించాలని సూచించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో పయనించే వాహన దారులకు ఆయా ప్రాంతాల్లో వాహనదారులు పార్కింగ్ చేసుకునేలా అందుబాటులో ఉన్న పార్కింగ్ స్థలాల వివరాలు ప్రత్యేక పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా గుర్తించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు. పార్కింగ్ ప్లేసెస్ వద్ద అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా నగరంలో ఖాళీగా ఉన్న ప్రైవేటు స్థల యజమానులు పార్కింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన పక్షంలో వారు పాటించాల్సిన నియమ నిబంధనలు తయారు చేయాలన్నారు. ముఖ్యంగా మెయిన్ రోడ్డు తో పాటు ట్రాఫిక్ రద్దీగా ఉండే కాలనీ రోడ్లను గుర్తించి అనువైన స్థలాను గుర్తించాలని అన్నారు. అదే విధంగా కమర్షియల్ మాల్స్ వద్ద కూడా వాహన పార్కింగ్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ స్థలాల వద్ద ప్రకటనల ద్వారా జిహెచ్ఎంసి ఆదాయం పెంచడం కోసం ప్రత్యేకంగా దృాఎష్టి సారించాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా ఏజెన్సీ పార్కింగ్ సంబంధించిన నిర్మాణ నమూనాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కమిషనర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఇ.ఎన్.సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, సి సి పి రాజేంద్రప్రసాద్ నాయక్, ప్రాజెక్టు సి.ఈ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిహెచ్ఇఎల్‌లో 31వ సిఎమ్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం







హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ అయిన సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రక్కన బిహెచ్ఇఎల్ సర్కిల్‌లో బుధవారం ఉదయం 10:19 గంటలకు వైద్య ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా చైర్మన్– ఎంబిసి కార్పొరేషన్ – తెలంగాణ టి పిసిసి జనరల్ సెక్రటరీ – సి. జైపాల్‌రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కట్టా శ్రీనివాస్‌గౌడ్, ల్యాండ్ లార్డ్ నదీం ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. మొదటి కొనుగోలును వజ్రం కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ కోల ఆంజనేయులు చేశారు. సిఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకట రమణ మట్లాడుతూ తమ సంస్థను గత 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మా యొక్క 31వ షో రూమ్‌ను బిహెచ్ఇఎల్‌లో ప్రారంభించడ చాలా సంతోషంగా ఉంద న్నారు. సిఎంఆర్‌లో షాపింగ్ అంటే తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబ మంతటికీ నచ్చే విధంగా వ స్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుం దన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 31వ షోరూమ్‌ను బిహెచ్ఇఎల్‌లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ హీరో రామ్ పోతినేని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సిఎంఆర్ గత 40 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలి టీకి, డిజైన్స్‌కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగు రాష్ట్రాల లో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. సిఎం ఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామి లీ షాపింగ్ మాల్ అని చెప్పారు. అభిమానులతో సెల్ఫీలు తీసుకొని ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని నింపారు.



# దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం

- రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటాం
- వంద రోజుల రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం గాంధీ భవన్ లో రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి శాసన సభకుకు పోటీ చేసిన గొంటి విక్రమ్ యాదవ్ ఆధ్వర్యంలో మజ్లిస్ పార్టీ నాయకులు, బీ ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి చిన్నారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ .... దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ సీట్లు గెలుచుకోవడం ఖాయమని చిన్నారెడ్డి వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుని పోతోందని చిన్నారెడ్డి తెలిపారు. వంద రోజుల రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. రానున్న పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృాఎషి చేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలు పించు కోవాలని చిన్నారెడ్డి పిలునిచ్చారు. ఈ సందర్భంగా విక్రమ్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు విక్రమ్ యాదవ్ , ఎం. శ్రీశైలం యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, గొంటి రాహుల్ యాదవ్, సాల్మాన్ రాజ్, ప్రేమ్, పద్మారావు, ప్రసాద్, జగన్నాథం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎం.ఏ.ఫహీమ్ నియమితులయరు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, ఓ బి సి రాష్ట్ర కోఆర్డినేటర్ భారత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న లు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బీసీ అయిన ప్రధాని బీసీలను మోసం చేస్తాడా?

- ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశాడు
- దేశాన్ని భ్రష్టు పట్టించినందుకు అవకాశం ఇవ్వాలా ?
- దేవుడు భవ్య రామ మందిరం బువ్వ పెడుతుందా
- భారతదేశం అన్ని వర్గాల అన్ని మతాల సమూల కలయిక
- అందరి ఆమోదయోగ్యంతో కాంగ్రెస్ దేశాన్ని అభివృద్ధి పరిచింది
- డా.జి . వెన్నెల గద్దర్,



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేసిన దౌర్భాగ్య పరిస్థితి నరేంద్ర మోడీదేనని కంటోన్మెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ జి వెన్నెల గద్దర్ అన్నారు.ఎన్నికల కోడ్ రానే వచ్చింది వలస పక్షులు ఇప్పుడిప్పుడే గూళ్ళను వెదుక్కుంటూ కుదుట పడుతున్నాయి. బీజేపీ అధికారంలోకి రాకముందు 370 రూపాయలు ఉన్న గ్యాస్ సిలెండర్ అమాంతంగా 2022 కు 1200 రూపాయలైంది, అరవై రూపాయల ఉన్న పెట్రోల్ డీజిల్ రేట్లు 110 కి పెంచి గత వారంలో గ్యాస్ రెండు రూపాయల భారీ వితరణ చాటుకున్నాడు మోడీ. బూటకపు వాగ్దానాలు బూటకపు గ్యారెంటీతో టీవీ సామాజిక మాధ్యమాలలో అప్పనంగా వచ్చిన డబ్బును అడ్వర్టైజ్మెంట్లు తగలేస్తున్నారు. పూట పూటకు ఖరీదైన దుస్తులు ధరించి విలాసవంతమైన హోటళ్లు, విమానాలలో తిరుగుతూ పగటివేష గాడిని తలదన్నే మాటలు చేతలు. ఆంధ్రప్రదేశ్ సభలో మోడీ రాష్ట్రానికి తాను ఏమి చేస్తారో, ఏం ఇస్తారో చెప్పలేదు. 2019 లో తాను ప్రారంభం చేసిన అమరావతి నాశనం అయితే దాని గురించి ఒక్క మాట మాట్లాడలేదు. పది సంవత్సరాల క్రితం ఇతర దేశాల్లో ఉన్న నల్ల డబ్బు తెచ్చి ఒక్కో మనిషికి 15 లక్షలు ఇస్తానన్న సంగతి మరచిపోయాడు. సమాన విద్యావకాశాలు లేని నూతన విద్య విధానాన్ని ప్రవేశపెట్టి కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణకు పెద్ద పీట వేస్తున్నారు. దేశంలో ఓబీసీల్లో 983 కులాలకు ఐదేండ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. మోదీ నేతృాఎత్వంలో చేతగాని పాలన సాగుతుంది, వ్యవస్థలన్నీ పతనమై పోయాయి, నిరుద్యోగం 8.4 శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బహుజనుల లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 54% బీసీలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బీజేపీ గద్దె దిగి పోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బీసీలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) 16(4) లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్ కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లా? అసలు ఎందుకు వెయ్యాలో చెప్పలేదు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం లాంటి మీడియా,అధికారంలో ఉన్న ప్రభుత్వాల బూట్లు నాకుతూ కేవలం తమ స్వార్థం కోసం ఊకదంపుడు ఉపన్యాసాలను షేర్ చేస్తున్నారు. నిజంగా దేశభక్తి కలిగిన వారయితే, దేశాభివృాఎద్ధి కోరే వారయితే అది నీవైన, నేనైన లేదా ఇంకెవరైనా సరే కుల మతాలకతీతంగా పై అంశాల వంటి వాటి సాధన కోసం పాటుపడాలి. ఇక మోడీ భక్తుల చూపంతా దేవుడు, భవ్య రామ మందిరం, మతము, కులం, హలాల్, హిజాబ్, మసీదు, జట్కా, ఆవు, పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్, క్రికెట్ వాట్సాప్ సామాజిక మాధ్యమాలలో పైసా ఖర్చు లేకుండా వీటిని ప్రచారం చేస్తున్నారు. ఆంధ్రలో బీజేపీ పార్టీకి ఒక సర్పంచ్, ఒక ఎంపిటిసి లేదు. ఇలాంటి బీజేపీ పార్టీకి చంద్రబాబు నాయుడు ఆరు యంపీ సీట్లు పదికి పైగా ఎమ్మెల్యే సీట్లు ఇస్తున్నారు. అన్నదమ్ముల వలె కలిసి ఉన్న ప్రజల మధ్య మతం అంటూ చిచ్చు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న బీజేపీ పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో పునాదులు కడుతున్నాడు చంద్రబాబు. టీడీపీ పార్టీలో ఉన్న ముస్లిం సోదరులు ఇప్పటికి అయినా కళ్ళు తెరవాలి. ఒక్కసారి బీజేపీ పరిపాలిస్తున్న రాష్ట్రాలను చూడండి. ముస్లిం మహిళలకి ఎంత ఇబ్బంది పెట్టారో తెలుస్తుంది. హత్రాస్, బిల్కిస్ బానో కేసు విషయంలో, రెజ్లర్ల లైంగిక వేధింపుల విషయంలో బీజేపీ ధోరణి చూస్తూనే ఉన్నాము. బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు నాయుడికి ఈ ఒక్కసారి బుద్ధి చెప్పండి. చంద్రబాబు బీజేపీ ఓటమి ఎలా ఉండాలి అంటే మళ్ళీ రాష్ట్రం వైపు బీజేపీ కన్నెత్తి చూడకుండా ఉండాలి. బీజేపీ నేతలు తమకు 370 సీట్లు సొంతంగానే వస్తాయంటున్నారు. ఆర్టికల్ 370 రద్దు స్ఫురణకు తెస్తూ సొంతంగా 370 వస్తాయాంటూ ఊదర గొట్టారు. కేవలం ప్రతిపక్షాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ కొట్టడానికి చేస్తున్న వ్యాఖ్యలు తప్ప వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నం అని రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారందరికీ తెలిసిందే. ఉత్తర భారతంలో రాష్ట్రాల పరిస్థితి గమనిద్దాం. 80లోక్సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్. బీజేపీ ఆయువు పట్టు. గత ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏలోని ఏడీ(ఎస్) తో కలువుకుని బీజేపీ పొందినవి 64 సీట్లు. గుడి కట్టేసాం కాబట్టి రాముడు తమను కాపాడుతాడు అనేది వారి ఆశ, ఆలోచన. అయితే గ్రౌండ్ రియాలిటీ వేరు. గత పదేళ్లుగా అక్కడ జరిగిన అభివృాఎద్ధి శూన్యం. మతోన్మాదం మెజారిటీ తరహా అయినా మైనారిటీ తరహా అయినా ప్రమాదకరమే. అన్ని రకాల మతోన్మాదాన్ని నిశితంగా వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. బీజేపీ ప్రభుత్వ విధానాలు, సంఘ పరివార్ కార్యక్రమాలు లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పునాదులను ధ్వంసం చేస్తున్నారు.సంఘపరివార్ శక్తుల విభజనవాద, ఫాసిస్తుతరహా చర్యలు శ్రామిక ప్రజల వర్గ ఐక్యతను, దేశ సమగ్రతను దెబ్బ తీస్తుందన్నారు.

## హైదరాబాద్‌లో తమ మొదటి స్టోర్‌ను ప్రారంభించటం ద్వారా ఆడంబరతకు తాజా చిరునామాగా మారిన స్టార్లా జ్యువెల్స్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్, మార్చి 20, 2024 అధునాతనత, నైతిక లగ్జరీపై సరికొత్త దృాఎక్పథాన్ని పరిచయం చేస్తూ , అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న హైదరాబాద్లో తమ తొలి స్టోర్ను ఘనంగా ప్రారంభించినట్లు స్టార్లా జ్యువెల్స్ సగర్వంగా ప్రకటించింది. జూబ్లీహిల్స్లోని సందడిగా ఉండే వీధుల మధ్య నెలకొల్పబడిన ఈ కొత్త స్టోర్ సాంప్రదాయం మరియు ఆధునికత యొక్క అద్భుతమైన సమ్మేళనానికి హామీ ఇస్తుంది, వివేకవంతులైన వినియోగదారులకు తమ జీవితంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన క్షణాలను వేడుక జరుపుకోవడానికి రూపొందించిన ఆకర్షణీయమైన ఆభరణాల కలెక్షన్లను అందిస్తుంది.దీని ఆఫరింగ్స్ లో అత్యంత కీలకంగా ప్రయోగశాలలో అభివృాఎద్ధి చేసిన వజ్రాలు ఉన్నాయి. ఈ వజ్రాలు, సహజంగా గనులలో తవ్విన వజ్రాల వలే ఒకే తరహా స్ఫటిక నిర్మాణం మరియు ఒకే విధమైన భౌతిక, రసాయన , ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, వాటితో పోలిస్తే 80% తక్కువ ధరకు లభిస్తాయి. అత్యాధునిక సౌకర్యాలలో ఖచ్చితత్త్వం తో రూపొందించబడిన ఈ వజ్రాలు, గనులలో తవ్విన వజ్రాల వలె ప్రకాశం మరియు ఆకర్షణను వెదజల్లుతాయి కానీ పర్యావరణ, నైతిక చిక్కులు లేకుండా ఉంటాయి. తవ్విన వజ్రాల వలె కాకుండా, ల్యాబ్-లో వృాఎద్ధి చేసిన వజ్రాలు కూడా ఎలాంటి మలినాలను కలిగి ఉండకుండా ప్రత్యేకతను చూపుతాయి. ల్యాబ్ లో వృాఎద్ధి చేసిన వజ్రాల ఆభరణాలు సైతం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ వంటి అంతర్జాతీయ శ్రేష్ఠత యొక్క అత్యున్నత ప్రమాణాలకు గుర్తింపు పొందాయని స్టార్లా జ్యువెల్స్ వెల్లడించింది. స్టార్లా జ్యువెల్స్ ప్రతి ఆభరణము చక్కదనంతో అబ్బురపరచడమే కాకుండా పర్యావరణ, నైతిక సోర్సింగ్ సూత్రాలను కూడా పాటిస్తామనే భరోసా ను ల్యాబ్ లో వృాఎద్ధి చేసిన వజ్రాలను ఎంచుకోవడం ద్వారా అందిస్తుంది .మొదటి స్టార్లా స్టోర్ను ప్రారంభించడం గురించి స్టార్లా జ్యువెల్స్ సహ వ్యవస్థాపకురాలు జ్యోత్స్న పన్నాల మాట్లాడుతూ వివేకవంతులైన కొనుగోలుదారులందరికీ అందుబాటులో ఉండేటటువంటి ఎంపికలు మరియు అద్భుతమైన నైపుణ్యాన్ని అందించడానికి స్టార్లా జ్యువెల్స్ అంకితం చేయబడింది. నాణ్యత మరియు చక్కదనం విషయంలో రాజీపడకుండా మా సరసమైన ఉత్పత్తులను అందించటంపై మేము గర్విస్తున్నాము. మేము పరిశ్రమ యొక్క ప్రమాణాలను పునర్నిర్వచించటానికి ఎదురుచూస్తున్నాము. సొగసైన స్పర్శతో ఏదైనా ముఖ్యమైన సందర్భాన్ని గుర్తించడానికి ఖర్చు ఎప్పుడూ అడ్డంకిగా ఉండదని నిరూపించడానికి మేము ఎదురుచూస్తున్నాము... అని అన్నారు. సుసంపన్నమైన వారసత్వం మరియు అత్యద్భుతమైన ఆభరణాలకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్లో మా మొదటి స్టోర్ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది అని స్టార్లా జ్యువెల్స్ సహ వ్యవస్థాపకురాలు రేఖ సోమవరపు అన్నారు. స్టార్లా అనేది మా డిజైన్లలో జీవితంలోని ఆనందం మరియు చైతన్యంను సంగ్రహించే ప్రయత్నం. మా ప్రత్యేకమైన నైపుణ్యం తదుపరి తరానికి ఆభరణాలకు మార్గం సుగమం చేస్తోంది, అలాగే సరసమైన ధరకు కొత్త బెంచ్మార్క్ను కూడా అందిస్తుంది. మా అసాధారణమైన నైపుణ్యం ద్వారా, మేము లగ్జరి ప్రమాణాలను పునర్నిర్వచించాలనుకుంటున్నాము, అదే సమయంలో సమకాలీన ఆభరణాల రూపకల్పన కోసం అందుబాటులో ఉండే కొత్త శకానికి నాంది పలుకుతున్నాము అని అన్నారు. ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేఖ సోమవరపు మరియు జ్యోత్స్న పన్నాలతో కలిసి ప్రఖ్యాత నటి రీతూ వర్మ పాల్గొన్నారు. ' స్టార్లా జ్యువెల్స్ తొలి స్టోర్ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగమైనందుకు గర్వంగా భావిస్తున్నాను' అని రీతూ వర్మ అన్నారు. నైతిక అభ్యాసాల పట్ల బ్రాండ్ అంకితభావం, చక్కదనం మరియు మనస్సాక్షి రెండింటినీ ప్రతిబింబించే సున్నితమైన ఆభరణాలను అందించడంలో దాని నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ఆమె అన్నారు విభిన్నమైన అభిరుచులు మరియు సందర్భాలకు తగినట్లుగా ఆకట్టుకునే కలెక్షన్ల శ్రేణికి ఈ స్టోర్ నిలయంగా ఉంది. కాలాతీత వివాహాభరణాల నుండి ఆకర్షణీయమైన కాక్టెయిల్ పీసెస్ వరకు, స్టార్లా జ్యువెల్స్ జీవితంలోని ప్రతి కోణాన్ని ప్రతిధ్వనించే ఆకర్షణీయమైన ఎంపిక శ్రేణి ని కలిగి ఉంది. కేవలం రూ. 10,000 ప్రారంభ ధర శ్రేణితో ఈ బ్రాండ్ నాణ్యత, నైపుణ్యం లేదా ఎంపిక పరముగా ఎలాంటి రాజీ పడకుండా లగ్జరీని అందుబాటులో ఉండేలా చేస్తుంది.

## శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయములో ప్రారంభమైన 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం బై రాములు కూడా సమీపంలోని డిఫెన్స్ కాలనీలో నెలకొన్న శ్రీ హరిహర క్షేత్రంలో 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. తొలి రోజు బుధవారం మహోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించిన గణపతి పూజ, మంగళవాయిద్య సంఘోషణ, వేదస్వస్తి, గోపూజా, భూతబలి, పుణ్యాహవచనము, అఖండ దీప స్థాపన, దీక్షాధారణ, అంకురారోహణ, వంచావరణ మహా వేదిక, కంకణధారణ, ఋత్విక్ కరణం, యాగశాల ప్రవేశం. అగ్ని ప్రతిష్ఠ అంకురార్పణ, కర్కరి స్థాపన, సర్వతో భద్ర మండప రాధనలు, కలుశాస్థాపన, యాగశాల ప్రవేశం. శ్రీ లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ హోమం, అనంతరం ఆలయ ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ హారతి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి లు పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి మహాస్వామి వారి ఆశీర్వచనముతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు గారి ఆచార్యబ్రహ్మత్వంలో పూజాకార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, హరీష్ రెడ్డి, నిర్మలేష్ గుప్తా, హరి గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



మన్సురాబాద్ డివిజన్ బాలాజీ నగర్ లో శ్రీ శివ ఆంజనేయస్వామి సహిత రామాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .. కర్మ న్ ఘాట్ ,మేజర్ న్యూస్.....

## క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు-ముగ్గురు అరెస్టు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః లెజండ్స్ క్రికెట్ ట్రోఫి-2024 ఇన్ న్యూయార్క్ సూపర్ స్టార్,వర్సెస్ రాజస్తాన్ కింగ్స్ ఫైనల్ మ్యాచ్‌కు జరిగే క్రికెట్ పోటీపై రహస్యంగా బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని అదుపు లోకి తీసుకుని,వారి వద్దనుంచి లక్షన్నర నగదు,రెండు ల్యాప్‌టాప్‌లు,5సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. బి. ఉదయ్ సింహరెడ్డి,మహ్మద్ ఫహీముద్దీన్, ఎం.భానులుకల్సి దిల్‌సుఖ్‌నగర్‌లో నివసిస్తున్నారు. వీరివద్ద గొప్ప తెలివి ఉండడంతో, వారు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ పద్ధతిని సృష్టించినప్పటికి,వారికి తగినంత మేరకు ఆదాయం లభించలేదన్నారు. సులభంగా డ బ్బులను సంపాదించేందుకుగాను అక్రమ మార్గంద్వారా బెట్టింగ్ నిర్వహించేందుకుగాను గూగుల్ పే,ఫోన్ పే ద్వారా ఈ అక్రమ దందాను కొనసాగిస్తున్న విషయం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, పోలీసులు రంగంలోకి దిగి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి లక్షన్నర రూపాయల నగదుతోపాటు ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ,సి.హెచ్. నవీన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.